
# పిలిసేవరు?

ఆర్ యస్. కె. మూర్తి



మంత్రి గోపాలంగారి ప్రైవేటు రూంలోకి తడబడుతున్న మనస్సుతోనే అడుగు పెట్టాడు గోవిందయ్య. గోవిందయ్యంటే ఆ ప్రాంతానికంతా పెద్దదైన కంట్రాక్టర్సు ఫరం జనరలు మేనేజరు. ప్రభువులింత పెంద లాడే లేచి, ఆఫీసుకొచ్చి, తనకు కబురు పెట్టారంటే పెద్ద విశే

షమే ఏదో ఉండి ఉంటుంది. అదేమిటో ఊహ కందకనే అతని మనస్సు తడబడుతున్నది కొంప తీసి—ఆ కూలి పోయిన బ్రిడి గొడవ కాదు గదా?

గోవిందయ్య గదిలో అడుగు పెట్ట గానే ఆతనివంక చూశారు మంత్రిగారు.

అమ్మయ్య! మంత్రివరేణ్యులకే తనతో ఏదో పని తగిలిందన్నమాట!.. లేకపోతే, కాగితాలు "చూడ్డం" అనే పనిలో నిమగ్నులై తన రాకను గుర్తించే వారు కాదు గదా!

ఓటవు పడిన మనస్సుతో వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు గోవిందయ్య... మంత్రుల గోత్రాలు కంట్రాక్టర్ల కెరుక!

"ఏం గోవిందయ్యా, ఈ మధ్య ఎక్కడా కనిపించడమే లేదే?" చిరు నవ్వులు చిందించారు గోపాలంబాబు.

'చిత్తం. చిత్తం '' అంటూ వాటిని స్వీకరించాడు గోవిందయ్య ఆ రెండు చిత్తాలలో ఏ ఒకటి వారి ప్రశ్నకు సమాధానంగా తీసుకున్నా ఫరవాలేదనే హామీ యిస్తూ.

"ఏం లేదయ్యా, నీతో ఓ చిన్న పని వచ్చింది..'' చెయ్యి క్రిందయ్యేటప్పటికి అమెరికా అధ్యక్షుడంతటివాడు నిక్సనై పోయాట్ట!

"చిత్తం" అని ఒక్కసారి మాత్రమే అన్నాడు గోవిందయ్య. ఈ సంగతి, తనకు ముందే తెలుసు కాబట్టి రెండుసార్లు చిత్తమనటం అనవసరమని కాబోలు!

"అదే... ఈ మధ్య మీ ఫరంలో క్లర్కుపోస్టు లేవో వచ్చినై టగా? మా మేనల్లుడు లేడూ, రఘు, వాడూ అప్లయి చేశాట్ట...."

ఇంత పెద్ద గోవిందయ్య నిజంగానే కంగుతిన్నాడు—ఈ మాట వినటంతో.

"అదేమిటి బాబుగారూ, చినబాబుకి ఉద్యోగమెందుకు?"

"నర్లే. ఈ కాలపు పిల్లలతో ఒకటా చిక్కు. మా రాధ లేదూ...అదే. మా అమ్మాయి. అది పట్టుపట్టి కూర్చుంది.పని చేసేవాడ్ని తప్ప చేసుకోనని. బావకు పని చేసే కర్మ మేమిటమ్మా .. అంటే వినదే! అదీ చిన్న ఉద్యోగమే చేయాలిట. ఈ పాడు నవలలు చదవటంతో వచ్చిన తిప్పల్లే యివన్నీ, ఇంతకీ మావాడికేమన్నా అవకాశముందేనా!"

"చిత్తం చిత్తం. తమరు చెప్పటం."

"మరి మీరు పరీక్షేదో పెట్టారుటగా?"

"ఏమిటీ. పరీక్షకు కూడ కూర్చొన్నా రటనా చినబాబుగారు!'' బుట్టో హిందూ దేశం మీద ద్వేషం మానుకున్నాడంటే కలిగేటంత ఆశ్చర్యం కలిగింది గోవిం దయ్యకు.

"అదే ...కూర్చోందామనే అను కున్నాట్ట. తీరా ఆ రోజే అమ్మాయి పందెం కాందిట. జేమ్సుబాండు సినిమాకు టిక్కెట్లు సంపాదించు. చూదాం నీ ప్రతాపం—అని. దాంతో వాడికి రోష మొచ్చి, అదేమిదేమని పి. యం. గారి చేతనే ఫోను చేయించి టిక్కెట్లు సంపా యించాట్ట. అందువల్ల...."

"పోన్లెండి బాబుగారూ. చినబాబు పరీ క్షలో కూర్చోవాలా ఏమిటి? ఎవరో రాం బాబుట. పరీక్షలో ఫస్టు నొచ్చాడు పైగా

"రక్షించావయ్యా. పెద్ద వర్రీ తీసే శావు."

"చిత్తం చిత్తం. మరి...."

"పిళ్ళ సమలక్కరలేదులే. మనో దంతా ప్యూర్ బిజినెసు! తెలుసుగా చెప్పు: ఫరవాలేదు."

"అదే ...అవంతెన కూలిపోయింది గదా! తమ రిపోర్టిఫోలిమో మార్చినట్లు న్నారు. కాస్త వారితో చెప్పి."

"ఓరి నీ గోల కూల! డబ్బు కట్ట

---

రాజ్యాంగమాంత్రాగంలో అసలు విలనెవరు?

విలను కాని నాయకుడు 'తంద్రి' ఉద్యోగస్థుడేనా?

---

బి. యి. ఇవ్వాళే ఆర్డర్సు పంపుదామను కున్నాం. ఇంకానయం. పంపాం కాదు. అది సరే. మరి చిన్నబాబు అప్లికేషనన్నా పెట్టారటనా?"

"ఏదో పెట్టాడుటలే కాని, మరేదో చాల సర్టిఫికేట్లు కావాలన్నారుటగా,అవన్నీ ఎక్కడున్నయ్యో. ఏమో? అందుకని...."

"పోనిదురూ. అవన్నీ నేను చూసు కుంటాగా. రేపు వచ్చి జాయినైనట్లు సంతకం పెట్టి వెళ్ళమనండి."

మంటారని భయమా ఏమిటి? మన పాలకు లంత "ప్రజా' పీడకులు కాదులే. భయ పడకు ఆ...అది సరే మన వూళ్ళో మంచి వజ్రాలు ఎక్కడ దొరుకుతయ్యో తెలుసా? వజ్రాల నెక్లెను కావాలని అమ్మాయి ఒకటే గోల! ..." ప్యూర్ బిజినెసు!

"ఎందుకు బాబూ, మా పీరావారి రాంగానే మంచి నెక్లెను దగ్గరుండి చేయించి రాధమ్మగారి పెళ్ళికి ప్రెజెంటు

చేయనూ? దయుంచండి....'' ప్యూర్ బిజినిస్సే మరి!

*  *

''మీరు పంపిన అప్లికేషనులో మీరు పి. యు. సి. ప్యాసైనట్లు దాఖలా సర్టిఫికేటు లేదు కాబట్టి, మీ అప్లికేషను తిప్పి పంపటమైనది.''

మెమో చదువుతున్న రాంబాబు విశ్చేష్టుడైనాడు బి. యు. డిగ్రీ పంపిన తన అప్లికేషనులో పి. యు. సి. ప్యాసైనట్లు దాఖలా లేదా? వళ్లు ఎన్నో సర్టిఫికేట్లు కావాలంటే అన్నీ వోపికగా పంపాడే! ఎంతో బాగా పరీక్షలు వ్రాశాడు తాను వచ్చినవారంతా మొదటి గంటలోనే లేచి పోతే ఈ ఉద్యోగమన్నా తప్పక వస్తుందని కలలు గంటున్నాడే! క్లర్కు పోస్టే అయినా, కంట్రాక్టర్పు పరం కాబట్టి తన యింజనీరింగు డిగ్రీ ఏదో ఒకనాటికి ఉపయోగ పడవచ్చని సంతృప్తి చెందాడే! కాని ఏమైంది తన బ్రతుకు?

నాన్నకెలా ఈ విషయం చెప్పటం!

పాపం, రిటైరైన బడిపంతులు. కుటుంబ పోషణకు ఎంత కష్ట పడుతున్నాడో! తానే విధంగానూ తోడ్పడక పోగా, ఎంతో ఖర్చు పెట్టాడు, ఈ ఉద్యోగానికి. ఎలా నాన్న ముఖం చూడటం? ఇంటికెలా వెళ్ళటం?

♦ ♦ ♦

అంత ఎండలోనూ పోయి పార్కులో కూర్చున్నాడు రాంబాబు.

మనస్సు శూన్యమై పోయింది అలోచనలు జీల్లేడు పత్తిలా ఎగరసాగినై. సాయంత్రి యెప్పుడై పోయిందో!

ఈ శూన్యపు బ్రతుకుల మీద, ఈ జీవచ్ఛవాలమీద చీకటి ముసుగునులాగి పారిపోవాలని చూస్తున్నాడు సూర్యభగవాన్లు.


సాయంత్ర ప్రసారం ప్రారంభించారు రేడియోవారు.

'' .. యువకులలో నైరాశ్యంపోవాలి. అధికారులలో అవినీతి, నాయకులలో ఆశ్రిత పక్షపాతం లేకుండా రూపు మాపటంలో యువకులంతా ప్రభుత్వానికి అండగా నిలవాలి చదువులుండి, శక్తి సామర్థ్యాలుండి కూడాఅవకాశాలు దొరకక వేలాది యువకులు నిరుద్యోగులుగా ఉంటే, ఆస్తిపాస్తులు పుష్కలంగా ఉన్న వారు ఉబుసుపోకకై ఉద్యోగాలకు రావటం సామాజిక అన్యాయం దీనిని తొలగించటానికి యువకులే....''

నిరుద్యోగ సమస్య మీద మంత్రి గోపాలంగారు ప్రసంగ వ్యాసం చదివేస్తున్నారు—రేడియోలో.

రింగుమేష్టరు కర్రతో పొడిస్తే తప్పని సరిగా తల ఎత్తి గాండ్రించే సర్కసు పులిలా తల ఎత్తాడు రాంబాబు.

పార్కులో నన్నా కాసేపు వది ఉండ




నీయకుండా, ఎందుకీ రేడియోలు! ఏమిటీ శుష్క ప్రసంగాలు! వీటికంటె శుభ్రంగా ఏ బూతు కథలన్నా చదివించకూడదూ?

బోను తలుపు వేస్తే పులికి కలిగించే రిలీఫ్‌లాంటిదేదో కలిగింది రాంబాబుకి ఈ ఆలోచన రావటంతో.

మురికి గుంటలో చల్లగా తల దూర్చుకు పడుకున్నట్లయింది అతని మనస్సుకి.

* * *

కల వచ్చింది రాంబాబుకి—బూతు కల!

బూతు కలలో హీరో అయ్యాడు, రాంబాబు.

అతనికి కామెడీ కలకాదు అదే గనక అయ్యుంటే, శూన్య మనస్కంగా అతను రోడ్డు మీద దొర్లుకుంటూ పోతుండగా ఏ లారీనో వచ్చి, గుద్దేసి ఉండేది— హాయి!

సుఖాంతమయ్యే - కనీసం కలన్నా!

కల ట్రాజెడీగానే అయినా, అది కల కాబట్టి, ఆ నాడతను యింటికి వెళ్ళేప్పటికి తండ్రి ఒకతన్ని హుషారుగా పలకరించాడు.

"ఒరేయి బాబూ! యివ్వాళ నా పాత విద్యార్థి ఒకతను కనిపించాడురా! అతనిప్పుడేదో పెద్ద వ్యాపారం చేస్తున్నాట్ట. నీ సంగతి చెపితే తప్పకుండా ఉద్యోగం వేయించుతానన్నాడ్రా. వినాయకరావని. ఈ మధ్య ఎం. ఎల్. ఏ కూడా అయ్యా

దట. నువ్వీరోజే బయలుదేరి హైద్రాబాద్ వెళ్లు. నేనలా సుబ్బయ్య దగ్గరికెళ్లి డబ్బు తెస్తాను.''

.సుబ్బయ్య డబ్బు యిస్తాడు. ఈ వూళ్ళో నాన్నకు అప్పిచ్చే విశాల హృదయుడు ఆయనొక్కడే. ఆయన హృదయంకంటె విశాలంగా ఉంటై ఆయన కూతురి కళ్ళు. ఆ చీమకళ్ళ చిన్నారికి తనను మొగుడ్ని చేయగలందులకై. వియ్యంకుడికి వేసే ఎరే ఆ డబ్బు!

"మళ్ళా అప్పు లెందుకు నాన్నా? ఇవన్నీ అయ్యేపనులా ఏమన్నానా!'' ... కలలో కూడా నైరాశ్యాన్నే ప్రదర్శించాడు రాంబాబు.

''అలా అంటే ఎట్లారా? వినాయకరావు తప్పక వేయిస్తాడనే నమ్మకం నాకుంది. మరీ మరీ చెప్పాడు కూడా నిన్ను పంపమని. నీకెందుకు? నువ్వు ప్రయాణంకా.''

నాన్న! ఈ ముసలితనంలో ఎంతటి ఆవేదనకు లోనవుతున్నాడో!

ఏమైనా సరే ఈసారి ఉద్యోగం లేకుండా మళ్ళా యింటికి రాకూడదు. భీషణ ప్రతిజ్ఞపట్టాడు బూతుకల హీరో!

* * *

కొడుకు ఉద్యోగ వివరాలు కావాలిట, తండ్రికి! కాని రాంబాబు వాటినేమని వ్రాయగలడు?....

తండ్రికి లభించిన ఆనందాన్ని యెలా హరించగలడు? రాంబాబుకి 'ఉద్యోగం' దొరికింది. అందులో సందేహంలేదు.

పాపం. వినాయకరావుగారే కష్టపడి యిచ్చారు అతనికా ఉద్యోగాన్ని.

రాంబాబు జీవికకు లోటులేదు. తనవారి బ్రతుకులూ సుఖంగానే వెళ్ళిపోవచ్చు. ఇక జీవితమంటారా? తిండికోసం కొట్టాటానికంటే మించిన విలువ ఏముంది. దానికి?

నాన్నకేదో వ్రాసేస్తే సరిపోతుందిలే అనుకున్నాడు రాంబాబు.

* * *

ఏమిటీ ముసలి జీవి తాపత్రయం! తనకిప్పుడు ఉద్యోగం దొరికింది కాబట్టి తన పెళ్ళికూడ కళ్లతో చూడాలని ఉన్నదిట. సుబ్బయ్యగారు కూడ తొందరపడుతున్నారట. ఏమంటావని వ్రాశాడు తండ్రి.

ఏమనగలడు రాంబాబు?

ఆ చీమకన్నుల చిన్నారిని తానెలా వివాహమాడగలడు... ఇక్కడో పెడదరొమ్ముల వయ్యారికి భర్తగా 'ఉద్యోగం' చేస్తున్న రాంబాబు?

అవును.... భర్త ఉద్యోగమే చేస్తున్నాడు రాంబాబు.

వినాయకరావుగారు దయతలచి అతనికిప్పించిన ఉద్యోగమే అది.

''నీకేం పర్వాలేదోయ్ రాంబాబూ! నీకు ఉద్యోగం దొరికేవరకు మాఇంట్లోనే

ఉండు. అమ్మా విశాలా! యితను రాంబాబని మా మేష్టారి అబ్బాయి. బి. యి. ప్యాసయ్యాడు. మన మేడమీద గదిలో ఇతనికేం కావాలో చూడమ్మా'' అని కూతురుకి అప్పగించాడు రాంబాబుని.

విశాల వార్డు అయిపోయ్యాడు రాంబాబు.

గార్డియన్‌గా ఆమె అతని సంరక్షణ భారాన్ని వహించింది. అతనికేంకావాలో కనుక్కోమన్న తండ్రి ఆజ్ఞను అతి సంతృప్తిగా నిర్వహించింది ఆమె.

రాంబాబు ఆశ్చర్యపోయాడు. తానింత ధైర్యాన్ని ఎలా చెయ్యగలిగాడు? ఒక కన్నెపిల్ల శీలాన్ని తానెలా అపహరించగలిగాడు?

కాని అతనికి త్వరలోనే తెలిసివచ్చిన దేమిటంటే ఆ పిల్ల శీలాన్ని తాను చెడగొట్టలేదని. తననే ఆమె చెడగొట్టిందని.

* * *

''అమ్మా విశాలా! ఇకనైనా నామాట వినమ్మా. డాక్టరు దగ్గర కెడదాం రామ్మా! రాంబాబు నీకు నచ్చాడంటివిగా, అతన్ని పెళ్ళిచేసుకుంటే రేపీపాటికి మళ్లీ తల్లివౌతావు కాబట్టి ఈ సారికూడా నా మాట వినమ్మా!'' వినాయకరావు గారి అభ్యర్థన.

''వద్దు నాన్నా! నేనా బాధ భరించలేను. రాంబాబు ఉత్త పిచ్చివాడు. అతనెలాగూ పెళ్ళికి వప్పుకున్నాడు గదా? మళ్ళీ యిప్పుడీ న్యూసెన్సంతా ఎందుకు'' కూతురి గారాబం

''మరి నీ కడుపు విషయం అతనికి తెలిస్తే బాగుంటుందా? రేపు తెలియకుండా ఉంటుందా?

''రేపటిదాకా ఎందుకునాన్నా! ఇప్పుడే చెప్పేద్దాం. నా బిడ్డకు తండ్రిగా ఉండే షరతుమీదనే అతన్ని పెళ్ళిచేసుకుందాం'' ఎన్నటికీ పడిపోని రూపాయి విలువ మీద ఆమెకున్న నమ్మకంతో షరతు పెట్టింది విశాల.

కొనుగోలు విలువ పడిపోయిన రూపాయి కోసరం తననే అమ్మకాల పెక్షనులో నిలబెట్టుకున్నాడు- కలలో హీరో రాంబాబు.

విశాల ఏర్పాటుకు అతను అంగీకరించాడు. ఆమెకు భర్తగా ఉండేటట్లు. ఆమె బిడ్డకు తండ్రిగా ఉన్నందుకు నెలకింతని తీసుకునేటట్లు

''నీకు జీతమేమిటి నాయనా! ఈ ఆస్థి అంతా నీదికాదూ!''—రాచకీయం నడపబోయారు ఎం. ఎల్. ఏ. గారు.

''అలా వీల్లేదండీ! నే నిక్కడకు వచ్చింది ఉద్యోగం కోసరం. జీతం లేకుండా బత్తెం మాత్రం దొరికే ఉద్యోగమంటే మా నాన్న బాధపడతాడు కాబట్టి జీతం ఏర్పాటు ఉండాల్సిందే'' అన్నాడు రాంబాబు.

* * *

ఉద్యోగం దొరికింది- రాంబాబుకి.

బోలెడన్ని బోనసులు అతనికి ఉద్యోగంలో లభిస్తూ ఉంటాయి

తన భార్యకొడుకు బారసాల పీటల మీద "ఉద్యోగి తండ్రి" గా కూర్చున్నందుకు మామగారు ఇంపాలా కారు బోనసుగా యిచ్చారు.

మనవడ్ని చూసి మురిసిపోయాడు రాంబాబు తండ్రి

"నెల తక్కువ వెధవైనా ఎంత ముద్దొస్తున్నాడురా నీ కొడుకు" అని మురిసిపోయింది రాంబాబు తల్లి.

నీ కొడుకు! అవును. 'ఉద్యోగితండ్రి కొడుకు!

తనకు ఉద్యోగం దొరికింది!

ఎన్నో బోనసులు!

రేపు విశాల బోనసుగా తనకో కొడుకునే కని యివ్వవచ్చు. ఆ మనవడు కలిగిన సంతోషం ఈమామగారు తనకో మంత్రి పదవినే కొని యివ్వవచ్చు బోనసుగా?

రాంబాబు అనుకున్నాడు. రేపు తాను కనక మంత్రి అయితే, రేడియాలో తన బూతులకథనే ప్రసంగ వ్యాసంగా చదివేస్తాడు. అంతే

ఆ విధంగా బూతు కలలో హీరో అయ్యాడు రాంబాబు ఆ కలలోనే అతని కొచ్చిన అనుమానం- తన ట్రాజెడీ కలలో విలనెవరో? .

* * *

" ఎన్నో త్యాగాలు చేసి వారలీ స్వాతంత్ర్యాన్ని సంపాదించారు! భార్యాబిడ్డలను, సుఖ సౌఖ్యాలను తృణప్రాయంగా ఎంచి, స్వాతంత్ర సమరాంగణంలోకి దుమికిన మహనీయులు ఎందరో! వారి స్మృతికి "

రేడియోలో మరొక ప్రసంగ వ్యాసం:

కొత్తగా బోషులో వద్ద బొబ్బలిలా గర్జించింది, రాంబాబు మనస్సు....పాపాత్ములు!

ఎన్నో త్యాగాలు చేశారుట . త్యాగాలు త్యాగాలు కాదు. జీవితాలను వ్యర్థం చేసుకున్నారు. తమవారి జీవితాలను దుఃఖమయం చేశారు. భావితరాలవారికి కష్టిటిని ఖరారు చేశారు. స్వాతంత్ర్యం సంపాదించి.

కాకపోతే.... ఆ ప్రసంగ వ్యాసాలు చదివే పెద్దలకు వారు మహనీయులే. వారి "పాపాలకు" (త్యాగాలకు?) ఫలితాలను అనుభవిస్తున్నది వీరే కదా?

ఆ ఫలితాన్ని అనుభవిస్తున్న వీరా? ఆ మాత్రం ముందు చూపు లేకుండా త్యాగాలు చేసి స్వాతంత్ర్యాన్ని సంపాదించినవారా? ఎవరు రాంబాబు బూతు కలలో విలన్లు?

* * *

అపలోజియా .

మంత్రి గోపాలంగారిలా మనదేశంలో నాయకులున్నారనే ఆరోపణను చెయ్యటం లేదు, కథకుడు

మంత్రి గోపాలంగారిలా మనుషులుంటే రాంబాబులు ఎలా ఉంటారో అన్యాపదేశంగా సూచించటమే ఈ కథకుని ఉద్దేశ్యం

మరి మనదేశంలో రాంబాబులు యిలాగే ఉన్నారు కదా ...అంటారా?

యు హేవ్ సెడ్ యిట్!